RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 23 పేజీలు: 04 సోమవారం 07 జులై 2025

## నో స్టాక్ సర్కార్..

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఈ ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఇది నో స్టాక్ సర్కార్.. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాజుగా బతికిన రైతును కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ రోడ్డు పాలు చేసిందని ఆరోపించారు. పోలీస్ స్టేషన్లలో ఎరువులు, విత్తనాలు అమ్మిన చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం రిపీట్ చేసిందని పేర్కొన్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా యూరియా కోసం భారీ క్యూ లైన్ లే కనిపిస్తున్నాయని వివరించారు. యూరియా మాత్రమే కాదు డీఏపీ, పొటాష్ కోసమూ రైతులకు తిప్పలు పడుతున్నారని తెలిపారు.



## లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.22,500 కోట్ల భారీ బడ్జెట్‌తో 4.50 ఇందిరమ్మ లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది..అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారుఅర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి ఇన్ని గృహాలు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదల కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. తాము రైతు భరోసా కోసం రూ.17,500 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు.ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల కోసం రూ.8 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని, డ్వాక్రా మహిళలకు రూ.లక్ష కోట్లతో రుణ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు.



## వాట్సాప్ లో మెట్రో టికెట్ బుకింగ్

మన సాక్షి గొంతుక డెస్క్ డిజిటల్ ప్రపంచంలో మెట్రో ప్రయాణం మరింత సులువైపోయింది. ఇప్పుడు టికెట్ తీసుకోవడానికి లాంగ్ క్యూలలో నిలబడాల్సిన అవసరం లేదు. కేవలం వాట్సాప్ ద్వారా మెట్రో టికెట్‌ను సులభంగా బుక్ చేసుకోవచ్చు.హైదరాబాద్ మెట్రోతో పాటు, మరికొన్ని నగరాల్లో కూడా ఈ సదుపాయం ఇప్పటికే ప్రారంభమైంది. దీనివల్ల నిమిషాల్లోనే మీ మొబైల్ నుంచే టికెట్ తీసుకోవచ్చు




## భారీగా తగ్గిన వంటనూనెలు

మన సాక్షి గొంతుక డెస్క్ సామాన్యులకు గుడ్ న్యూస్. వంట నూనెల ధరలు తగ్గనున్నాయి. ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకోవడంతో శనివారం మార్కెట్‌లో ఆవనూనె, నువ్వుల నూనె ధరలు తగ్గాయి.ఇది వినియోగదారులకు పెద్ద ఉపశమనం కలిగించనుంది. అయితే, వేరుశనగ నూనె, నువ్వుల నూనెల డిమాండ్ పెరగడంతో వాటి ధరలు కొంచెం పెరిగాయి. చికాగో ఎక్స్ఛేంజ్ మూసివేయబడినందున, సోయాబీన్ నూనె, ముడి పామాయిల, పామోలిన్, పత్తిగింజల నూనె ధరలు స్థిరంగా ఉన్నాయి.



## ఉచితంగా 20 వేల సైకిళ్ల పంపిణీ

మన సాక్షి గొంతుక డెస్క్ విద్యార్థులకు భారీ శుభవార్త. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయనున్నారు. రూ. 4 వేల విలువైన సైకిల్ విద్యార్థులకు ఉచితంగా అందనుంది.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా 20 వేల సైకిళ్లను పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈనెల 11న బండి సంజయ్ పుట్టిన రోజును పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయనున్నారు.





## అమెరికాలో భారీ వరదలు..

మన సాక్షి గొంతుక డెస్క్ అగ్రరాజ్యం అమెరికా లోని టెక్సాస్ రాష్ట్రంలో ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో అక్కడినదులుపొంగిపొర్లుతున్నాయి.ముఖ్యం గా లోతట్టు ప్రాంతాలన్నీ పూర్తిగా జలమయమయ్యాయి. వరదల ప్రభావంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటివరకు వర్షాలు, వరదల కారణంగా మృతిచెందిన వారి సంఖ్య 51కి పెరిగింది. మృతుల్లో 15 మంది చిన్నారులు ఉన్నారు. మరో 27 మంది బాలికలు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు.


## కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా



మన సాక్షి గొంతుక డెస్క్ కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్పాలనలో రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారా అని నిలదీశారు. నిరంతరం రాష్ట్రంలో రైతులను మోసం చేయాలని, రైతులను ఆందోళనకు గురి చేయాలని బీఆర్ఎస్ కుట్రలకు పాల్పడుతోందన్నారు. కుట్రపూరితమైన అబద్ధాలు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం మాజీ మంత్రి హరీశ్రావుకు అలవాటైపోయిందని ఎద్దేవా చేశారు. పంట వేసేటప్పుడు రైతులను ఆదుకునే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ప్రతి పంట సీజన్లో రైతులను ఆందోళనకు గురి చేసి, గందరగోళపరచాలనే దుర్బుద్ధి బీఆర్ఎస్ నేతలదని చెప్పారు. నిరుడు వానాకాలంతో పాటు ఇటీవలి యాసంగిలో భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రైతులు రికార్డు స్థాయిలో వరి పంట సాగు చేశారని తెలిపారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## గద్వాల ఎమ్మెల్యే ని సన్మానించిన 3వ వార్డ్ మాజీ కౌన్సిలర్, నాయకులు



మన సాక్షి గొంతిక గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 6గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి గద్వాల టౌన్ 3వ వార్డ్ మాజీ కౌన్సిలర్ గీత భర్త నాగులు యాదవ్, మరియు 30వ వార్డ్ నాయకులు జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి పూడూరు కృష్ణ,శ్రీను ముదిరాజ్, బంగి సుదర్శన్ మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు నాయకులు నాగేంద్ర యాదవ్, కొత్త గణేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జులై 6గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎదురుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసి సంఘసంస్కర్త స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధాని, కార్మిక రక్షణ శాఖ మంత్రిగా సామాజిక న్యాయ హరిత కులం కోసం కృషి చేసి చేయడం జరిగినది డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గారి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## బాబు జగ్గీవన్ రామ్ జీవిత చరిత్ర నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలి

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 6వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించిన. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఆయన రాజకీయ జీవితం నేటి తరాలకు ఆదర్శవంతం అఖండ భారతదేశానికి తొలి దళితఉపప్రధాని,సంఘసంస్కర్త ప్రముఖ స్వాతంత్ర యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగాజోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం ఆ మహానీయుడికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు మధుసూదన్ బాబు పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు సంఘ సమస్కర్త సమతావధి ప్రజా నాయకుడు మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,డిటిడిసి నర్సింహులు,భాస్కర్ యాదవ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,ఎల్లప్ప,జమ్మిచేడు సురేష్,టిఎన్ఆర్ జగదీష్, తిమోతి, పటేల్ శ్రీనివాసులు,పాతపాలెం ఆనంద్ గౌడ్, మ్యడం రామకృష్ణ, ఇసుక పరుశరాముడు, నంబర్ నర్సింహులు,ఇమ్మనేయిల్, చేపల చిన్న,చిన్ని నాగరాజు,బంగీ నవీన్,కృష్ణయ్య యాదవ్,ఆంజనేయులు తదితరులు ఉన్నారు..

## జిహెచ్ఎంసి కి ఉన్న ఆస్తులు ఎన్ని లెక్కలు తీస్తున్న అధికారులు...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 6 హైదరాబాద్ జిహెచ్ఎంసికి అసలు స్థిరాస్తులు ఎన్ని ఉన్నాయో జిహెచ్ఎంసి అధికారులకు అంతు పట్టడం లేదు. ఈ విషయంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆస్తులన్నీ మొత్తం సర్వే చేయాలని రాష్ట్ర ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ మేరకు సమీక్ష సమావేశం నిర్వహించి సర్వే చేయడానికి కన్సల్టెంట్ లను టెండర్లకు ఆహ్వానించారు. నాలుగు జోన్లలో మొత్తం దాదాపు 1400 స్థిరాస్తులు ఉన్నాయని ఇప్పటివరకు రికార్డులో ఉంది. ఇంకా ఎక్కడెక్కడ ఏ ఆస్తులు ఉన్నాయో త్వరలో మొత్తం సర్వే చేసి ఆస్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర ఉన్నతాధికారులు ఒక నిర్ణయానికి వచ్చారు. టెండర్లు పిలిచిన అనంతరం జిహెచ్ఎంసి కి మొత్తం ఆస్తుల వివరాలు తెలుస్తాయని అధికారులు తెలియజేశారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివుడి సేవలో మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ జాయింట్ సెక్రటరీ రామ్మోహన్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ రామ్మోహన్ కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శన అనంతరం ఆలయ ఆవరణలో గణేష్ మండపం వద్ద చైర్మన్ గోపాల్ రెడ్డి వారికి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి వేద పండితులు ఆశీర్వదించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ జనార్ధన్ ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం

### కార్మిక ఉపాధికల్పన గనుల శాఖ మంత్రిడా. జి. వివేక్ వెంకటస్వామి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 06. చెన్నూరు నియోజకవర్గం లో రాష్ట్ర కార్మిక ఉపాధికల్పన గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కోటపల్లిసివిల్ సప్లై గోదాంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ పంపిణీ చేశారు. కోటపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ప్రారంభం చేశారు. మంత్రిగా తొలిసారి కోటపల్లిలో అడుగుపెట్టిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...చెన్నూరు నియోజకవర్గంలో రూ. 500 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ప్రతిరోజూ మార్నింగ్ వాక్‌లో ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నానన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలుపూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుకలిలి అందజేస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రైతు భరోసా నిధులు ఇప్పటికే అమలులో ఉన్నాయన్నారు. కేవలం 9 రోజుల్లో రూ. 9,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. టింగ్ టింగ్' అని ఖాతాల్లోకి డబ్బులు వచ్చాయని రైతులు ఆనందంతో చెబుతున్నారన్నారు. మంత్రిగా ఛార్జ్ తీసుకున్నప్పటి నుండే అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాం అన్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో ఇసుక మాఫియా పూర్తిగా అదుపులో ఉందన్నారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడే వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతిపక్షాలు కావాలనే ఫేక్ ప్రచారం చేస్తున్నాయని,ఇలాంటి దుష్ప్రచారాలపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, పార్టీ నాయకులు,అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెన్నూరు నియోజకవర్గంలో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధికల్పన గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 06. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చెన్నూర్ మదన పోచమ్మ ఆలయంలో కార్మిక ఉపాధికల్పన గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రజలందరికీతొలిఏకాదశి,మొహరం పండగల శుభాకాంక్షలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగాఉండాలన్నారు. సమృద్ధిగాఈ ఏడాది వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. తొలి ఏకాదశి అంటే పండగలు ప్రారంభం అవుతాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. ఒకప్పుడు అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణను అన్ని రంగాల్లో ముందుండే రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను నిష్టతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.





## జులై 9 సమ్మెతో కార్మిక శక్తిని చాటుదాం





మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 06. జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ కార్యాలయం నుండి మందమర్రి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీని మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్యల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీని ఏఐసిడబ్ల్యు ఎఫ్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్ జెండా ఊపి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికులకు చెంపపెట్టులా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను సవరించాలని కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయవద్దని, పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ, కార్మికుల చివరి ఆయుధమైన సమ్మె హక్కును తీసివేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు, రైతులకు కనీసం మద్దతు ధరను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మిక కర్షకులందరూ కలిసి చేస్తున్న సమ్మెను సింగరేణిలోనూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బొగ్గు గనులు లేకపోతే కోల్ బెల్ట్ ప్రాంతం నిర్వీర్యం అవుతుందని పట్టణ వర్తక వ్యాపారులు కూడా ఈ సమ్మెపై ఆలోచించి బందుకు మద్దతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి ప్రభుత్వం బాటలోనే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మేమేం తక్కువ కాదన్నట్లు 10 గంటలకు వరకు పని చేయించుకోవచ్చంటు జీవో విడుదల చేయడం సరైన నిర్ణయం కాదని పని గంటల పెంపును కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కు తీసుకోకుంటే రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదని అన్నారు. మరోవైపు కార్మిక సంఘాలన్నీ ఇచ్చిన సమ్మెను వ్యతిరేకిస్తున్న బిఎంఎస్ రెండు లేబర్ కోడులను స్వాగతిస్తున్నామని మరో రెండింటిని వ్యతిరేకిస్తున్నామని చెబుతూనే కేంద్ర ప్రభుత్వానికి వంతపాడే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని కార్మికుల సైతం అర్థం చేసుకోవాలన్నారు. మహిళలను భూగర్భంలో మూడు షిఫ్టుల్లో పని చేయించే విధంగా ఉద్యోగ భద్రత లేని ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ ఉద్యోగాలను సృష్టించబోతున్న మోడీ ప్రభుత్వంతోపాటు పని గంటల పెంపును తీసుకు వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేలా ఈ సమ్మె నిర్వహించాలని వారు కార్మికులను కోరారు. మందమర్రి బస్టాండ్ వద్ద కాంట్రాక్టు కార్మికుల సంఘం బైక్ ర్యాలీని చేరుకొని బస్టాండ్ బ్రిడ్జి వద్ద నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జోరుక వెంకటేష్,నాగవల్లి శ్రీధర్,నామాని సురేష్, పసునూటి శ్రీకాంత్, లింగాల రమేష్, కవ్వ చైతన్య రెడ్డి, సత్యనారాయణ, మహమ్మద్ తాజుద్దీన్, సయ్యద్ అమీర్, శ్రీనివాస్, నవీన్, సురేష్ లు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 07 జూలై 2025

# స్వర్గీయ కాల్వ నర్సన్న యాదవ్ 6వ వర్ధంతి వేడుకలు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ ఈమన సాక్షి గొంతుక జులై 6 హైదరాబాద్ భీమారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం వ్యవస్థాపకులు యాదవ సంఘం జాతీయ నాయకులు స్వర్గీయులు కాల్వ నరసయ్య యాదవ్ 6వ వర్ధంతి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, అనంతరం స్వర్గీయులు కాల్వ నరసయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు, అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్వర్గీయులు కాల్వ నరసయ్య యాదవ్,గొల్ల కుర్మ యాదవ జాతిలో పుట్టడం ఎంతో అదృష్టమని, మచ్చలేని మనిషిగా స్వర్గానికి చేరిన గొప్ప నాయకున్ని కోల్పోయి మన రాష్ట్ర యాదవ సంఘం నాయకులకు తీరనిలోటు అని తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమలకు అనేక సేవలు చేసి మాజీ సిఎం కేసీఆర్ దృష్టికి గొల్ల కురుమల సమస్యలు తీసుకువెళ్లి గొర్రెల స్కీమ్ పెట్టేవరకు అహర్నిశలు శ్రమిస్తూ నిద్ర ఆహారాలు లేకుండా నిత్యం గొల్ల కురుమల ప్రజాల సేవె లక్ష్యంగా జీవితం అంకితం చేసిన నాయకుడు స్వర్గీయులు కాల్వ నర్సన్న యాదవ్ కి ఘన నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో సంఘం చెన్నూర్ నియోజకవర్గం అధ్యక్షులు పోతం సమ్మన్న యాదవ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మెండే మల్లేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి కేశవేణి సత్యనారాయణ యాదవ్ ఉపాధ్యక్షులు దారవేణి తిరుపతి యాదవ్. రమేష్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు.



## బీజేపి ఆధ్వర్యంలో ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

మనసాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జులై 06. మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం భీమారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ భీమారం మండల అధ్యక్షులు బోర్లకుంట శెంకర్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాడెం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సెగ్గెం మల్లేష్, కార్యదర్శి తాటి సమ్మగౌడ్, శెక్తికేంద్రం ఇంచార్జీ కొమ్ము కుమార్ యాదవ్, ఓబీసీ నాయకులు ఆవిడపు సురేష్ పాల్గొన్నారు.




## సంవిధాన్ లీడర్షిప్ ప్రోగ్రామ్ వైట్ టీ షర్ట్ ఇనిషియేటివ్ మెమెంటో ఆవిష్కరణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 06:ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సంవిధాన్ లీడర్షిప్ ప్రోగ్రామ్ %-% వైట్ టీ షర్ట్ ఇనిషియేటివ్ కార్యక్రమం సందర్భంగా, యువతలో రాజకీయం పట్ల అవగాహన పెంచడానికి నిర్వహించిన కార్యక్రమంలో మెమెంటోలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెమెంటోలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతలో రాజ్యాంగ విలువలు, నాయకత్వ నైపుణ్యాలపై అవగాహన పెంచే తరహా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమానికి యుత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల వైస్ ప్రెసిడెంట్ ఆవిడపు రవితేజ, హరికృష్ణ, శిశిందర్, శివసాయి, చంద్రశేఖర్, రాజశేఖర్, సమ్మయ్య, చింతం సృజన్ యువత, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



మన సాక్షి గొంతుక/మల్యాల భారతీయ జనతా పార్టీ మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో ఆదివారం రోజున జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు నిర్వహించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా గాజుల మల్లేశం మాట్లాడుతూ 6 జులై 1901 కలకత్తాలో జన్మించిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గొప్ప దేశభక్తి, దూర దృష్టి గల నాయకుడు, విద్యా వేత్త, స్ఫూర్తి ప్రదాత,డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం జీవించారు. దేశం కోసం మరణించారు. దేశం కోసం అమరులయ్యారని గుర్తు చేసుకున్నారు. ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు అనే చట్టాన్ని తిరస్కరించాలని అఖండ భారత దేశం కోసం 1953 జూన్ 23న తన జీవితాన్ని అర్పించిన పుణ్యాత్ముడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ. అతి చిన్న వయసులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా నియమితులయ్యారన్నారు.విద్యా, రాజకీయ, సమాజం సంస్కృతి ఇలా అన్ని రంగాలలో గణనీయమైన కృషి చేశారన్నారు. వారు జీవించి ఉన్నంతకాలం సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని వారి సిద్ధాంతాలకు వారి ఆశయాలకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పాలన కొనసాగుతుందని సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ ప్రయాస్ సబ్ కా విశ్వాస్ అనే మంత్రాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సంఘని రవి.బిజెపి ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. బొట్ల ప్రసాద్. కటకం లత. డబ్బు గోవర్ధన్ రెడ్డి. నక్క ఆనందం. జనగం రాములు. రుత్త కిషన్. బండారి రాజు. ముత్యాల మధు. కటకం హర్షవర్ధన్. నల్ల జీవన్ రెడ్డి. జిల్లాల రమేష్. మేదరి ప్రభాకర్. ముద్దమల్ల స్వామి. డానియల్. దేవరాజ్ . నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పరామర్శ

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ అభివృద్ధి ప్రదాత, నియోజకవర్గపు పేదల పెన్నిధిఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మండల లోని తమ్మడపల్లి బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంసాని సిద్ధారెడ్డి, బైరగోని దామోదర్, కంసాని కృష్ణారెడ్డి, కంసాని మధుసూదన్ రెడ్డి, బాదం శ్రీనివాస్, కాసగోని రాజు, రంగు భానుచందర్, మట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై కలిసికట్టుగా ముందుకు సాగాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి బీ కోరుట్ల (జవ్వాజి గంగాధర్) : భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది స్వర్గీయ డా.బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై దేశ పౌరులుగా ప్రజలందరు ఏకమై కలిసి కట్టుగా ముందుకు సాగాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు.ఆదివారం కోరుట్లలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మున్సిపల్, విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పేట భాస్కర్ సంఘ నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాలకు శ్రమ జీవులకు కార్మికుల పక్షాన అనేక సంస్కరణలు తెచ్చిన ఆద్యుడు భారత పార్లమెంట్ లో నలభై ఏండ్ల పాటు వివిధ మంత్రి పదవులు చేయడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా ఎనలేని సేవలు చేసిన బాబు జగ్జీవన్ రామ్ కు దేశ అత్యున్నత అవార్డు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.అంతటి మహానీయుని పేరిట కోరుట్ల పట్టణంలో నిర్మాణం అవుతున్న పార్కు పనులు మద్యలోనే అగిపోవడం బాధకరమని ఇకనైనా వెంటనే సంబందిత కాంట్రాక్టర్లని పిలిచి పనులు పూర్తి చేయించాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ ను పేట భాస్కర్ కోరారు. ఈకార్యక్రమంలో విగ్రహా కమిటీ ప్రధాన కార్యదర్శి చిట్యాల లచ్చయ్య, మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ నాయకులు బెక్కెం అశోక్, బొల్లె గంగాధర్, పసుల చిన్నయ్య, సామల్ల దశరథం,శనిగారపు రాజేశ్వర్, చిట్యాల అశోక్, రాంబాబు, రవి సంజీవ్, రూపెష్, రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైన బోసు శివాంజలి



స్టేషన్ ఘన్‌పూర్, జూలై 06, (మనసాక్షి గొంతుక )స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన శివాంజలి ఇటీవల పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకుని సీటు సాధించిన శివాంజలిని ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శివాంజలి మాట్లాడుతూ చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని అన్నారు. నాచదువుకు పూర్తి స్థాయిలో సహకరించిన తల్లిదండ్రులు విజయ సాంబరాజు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.



## మునిస్వామి కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

### మిత్రుడు వినోద్ సమక్షంలో ఆర్థిక సాయం చేసిన తోటి విద్యార్థులు

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 6 జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన బి. మునిస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. భార్య, పిల్లలు ఒంటరి కావడంతో వారిని ఆదుకునేందుకు నిర్ణయించుకున్న బి.మునిస్వామి చిన్ననాటి స్నేహితులు ఆర్థికంగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పదవ తరగతి చదివిన 2007-08 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు ఆదివారం రూ. 50 వేల పై చిలుకు సేకరించి ఆర్థిక సహాయాన్ని మునిస్వామి కుటుంబానికి ఆదివారం అందజేశారు. భవిష్యత్‌లో కూడా అండగా ఉంటామని వారు భరోసాను కల్పించడంతో బాధితుడి కుటుంబానికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిందని కుటుంబ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ తిరుమల్, వెంకటేష్, బి.తిమ్మప్ప, లక్ష్మన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్లకు బిజెపి అండ



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 6ప్రజాస్వామ్యంలో పత్రికా రంగం అనేది నాలుగో స్తంభం ఎక్కడ ఏ విధమైనటువంటి సమాచారం తెలుసుకోవాలన్న అది కేవలం ప్రింటింగ్, ఎలక్ట్రానిక్ మీడియా వాళ్లతోనే సాధ్యమవుతుంది ఈ సామాజిక సేవకు వాళ్లకి ఇప్పటివరకు ఎక్కడ కూడా తగిన గౌరవం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఎటువంటి ఫలితాన్ని ఆశించకుండా జర్నలిస్టులు సేవ చేస్తున్నప్పటికీ ప్రభుత్వము నుండి ఇప్పటివరకు డిమాండ్లు న్యాయం చేయలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని , నూతన అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని, ప్రభుత్వం నుంచి మెడికల్ వైద్య సదుపాయాలు కల్పించాలని, వారి యొక్క కుటుంబ సామాజిక బాధ్యత గౌరవేతనం ఇవ్వాలని వీరి యొక్క సమస్యల కోసం భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ తెలియజేయడం జరిగింది

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతి నిధి కోరుట్ల (జవ్వాజి గంగాధర్ ) : రాష్ట్రీయవాది గొప్ప విద్యావేత్త భారతీయ జన సంఘం వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని 23వ వార్డులో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి వారి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది అలాగే ఆయన జయంతి సందర్భంగా స్థానిక ఆసుపత్రి మరియు దేవాలయం ప్రాంగణంలో వారి జ్ఞాపకార్థం మొక్కలు నాటి ఆయన దేశానికి మరియు పార్టీకి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ , వార్డు ఇన్చార్జ్ చెట్టు పెల్లి మమత ఓం ప్రకాష్, పర్యావరణ పరిరక్షణ కమిటీ కో కన్వీనర్ సుధవేణి మహేష్ గౌడ్, జిల్లా నాయకులు ఇందూరి తిరుమల వాసు, కస్తూరి లక్ష్మీనారాయణ, 22వ వార్డు మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ ,పట్టణ మాజీ అధ్యక్షులు చిరుమల ధనుంజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, పోతుగంటి శ్రీనివాస్ బెక్కం అశోక్, శ్యామ్, రమేష్, పంబాల అజయ్, మరియు వార్డు ప్రజలు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఈనెల 8వ తేదీన అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

### .......కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్

మన సాక్షి గొంతుక ప్రతి నిధి కోరుట్ల ( జవ్వాజి గంగాధర్): గురు పౌర్ణమిని పురస్కరించుకొని తమిళనాడులో ఈ నెల 10 వ తేదీన అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తుల కొరకు కోరుట్ల డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ తెలిపినారు. ఇట్టి సూపర్ లగ్జరీ బస్సు 8వ తేదీన సాయంత్రం 4 గంటలకు కోరుట్ల నుండి బయలుదేరి కరీంనగర్, హైదరాబాద్.. మీదుగా వెళ్ళి 9వ తేదీన కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకొని అనంతరం 10 తేదీన ఉదయం అరుణాచలం చేరుకొని అరుణాచలంలో గిరిప్రదక్షిణ చేసి దర్శనం అనంతరం అదే రోజు రాత్రి బయలుదేరి 11వ తేదీన గద్వాల జోగులాంబ అమ్మవారిని దర్శనం చేసుకొని సాయంత్రం వరకు కోరుట్లకి తిరిగి వచ్చును. ఇట్టి గిరి ప్రదక్షిణ టూర్ ప్యాకేజీ ధర కేవలం పెద్దలకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు, పిల్లలకి మూడు వేల ఎనిమిది వందలుగా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ చార్జీలు, టోల్ టాక్సులు, మరియు బార్డర్ టాక్స్ లు కలుపుకొని టూర్ ప్యాకేజీగా సంస్థ అతి తక్కువ ధరకే అందిస్తున్నది.కావున కోరుట్ల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని అలాగే మరిన్ని వివరాలకై 7989235379,9963961503,9440485576 నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం




మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్సమసమాజ స్థాపనే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డిఅన్నారు.ఆదివారం మధిర రిక్రియేషన్ క్లబ్ లో సిపిఐ మధిర మండల 18వ మహాసభ పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు అధ్యక్షతన జరిగింది.మహాసభ ప్రారంభానికి ముందు సభా ప్రాంగణంలో నల్లబోతు రత్తమ్మ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ,దేశంలో రోజురోజుకు ఆర్థిక సమానతలు పెరిగిపోతున్నాయని,కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ప్రధానంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను హతమార్చుతున్నట్లు ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని నిత్యవసర సరుకుల ధరలను ప్రతి ఒక్క సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో తాగునీరు విద్య, వైద్యం మరింత మెరుగుపడాలన్నారు.ప్రజా భాగస్వామ్యం లేకుండా విజయాలు సాధించలేమని, ప్రజా సమస్యల కోసం పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సూచించారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి సిపిఐ జిల్లా కార్యదర్శి ఏపూరి రవీందర్ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు సిపిఐ జిల్లా సమితి సభ్యులు చావా మురలీకృష్ణ ఎంపి రహీం మడపల్లి లక్ష్మణ్ జల్లా బ్రహ్మం పరుచూరి రాము సిపిఐ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న బీసీ పొలిటికల్ జె ఏ సి చైర్మన్ రాచాలయుగేందర్ గౌడ్

ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 6(మన సాక్షి గొంతుక ): మదనాపూర్ మండలం లక్ష్మీపల్లి గ్రామంలో...బీసీ పొలిటికల్ జెఎసి మదనాపూర్ మండల కన్వీనర్ దేశి నరసింహ యాదవ్ గారి సతీమణి స్వర్గీయ శ్రీమతి మంజుల గారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్, మదనాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, చర్లపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, మదనపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మొహరం వేడుకలలో పాల్గొన్న సిహెచ్ యాదయ్య

### మార్కెట్ కమిటీ మహేశ్వరం మండల్ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో.. సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ... శాంతి, సహనం, త్యాగానికి ప్రతీకగా మొహర్రం నిలుస్తుందని అన్నారు. ముహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని గుర్తుచేసే సందర్భంగా భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలన్నారు. మొహర్రం హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందని మొహరం పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది మొహరం పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాల్గొనడం జరిగింది అమీర్జాన్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య కి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ , జలలుద్దీన్, హెచ్ పోలీస్ పటేల్, వాజీదో పటేల్,తొంట సంతోష్,దయాకర్, బీర్ల ప్రశాంత్, సిహెచ్ బాలు అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్,ప్రజా గాయకుడు సాయి చంద్ విగ్రహానికి పూలమాలలు



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 6వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎల్కూర్ శ్యామ్ రాజ్ తెలంగాణ రాష్ట్ర సాధనకై అనునిత్యం తన ఆటపాట మాటలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మేల్కొల్పిన తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు అనునిత్యం పోరాడిన ప్రజా గాయకుడు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సాయి చందు తన స్వంత గ్రామం అమరచింత లో నెలకొల్పిన సాయి చంద్ కాంస్య విగ్రహానికి ఆదివారం మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎల్కూర్ శ్యామ్ రాజు పూలమాలలతో నివాళులు అర్పించి ప్రజా గాయకుడు సాయి చందు పట్ల ఉన్న తన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎల్కూరు శ్యామ్ రాజు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం అవతరణకై ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న దోపిడి పై అనునిత్యం రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఆటపాట మాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి ఉద్యమం వైపు నడిపించిన ప్రజా గాయకుడు సాయి చందు అని కొనియాడారు.సాయి చందు మరణం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇప్పటికీ తీరని లోటు అని అన్నారు.నేటికీ తన ఆట పాట మాట తెలంగాణ రాష్ట్ర ప్రజల మనస్సులో చిరస్థానం ఉంటుందని అన్నారు.సాయి చందు లేని లోటు ఎవరు పూడ్చలేనిదని అన్నారు.

## ముస్లిం సోదరులకు మొహరం పండుగ శుభాకాంక్షలు గుండెమోని అంజయ్య

### గుండె మోని అంజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏ రాజేందర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో..మొరం పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ పీర్ల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ పండుగలో పాల్గొన్న గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు గుండెమోని అంజయ్య ముదిరాజ్ మరియు మండల్ సీనియర్ నాయకులు కేజే ప్రసాద్ మరియు గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షఫీ జాన్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు అమీర్పేట్ ఏ రాజేందర్ పాల్గొనడం జరిగింది



## తెలంగాణ భవన్ లో జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న... రావుల మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి

ఖిల్లా ఘన్పూర్ మండల్ . జులై 06 ( మన సాక్షి గొంతుక ): హైదరాబాదులో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించడం జరిగింది కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్లు అల్లిపూర్ వెంకటేశ్వర్ రెడ్డి ఎర్రోళ్ల శ్రీనివాస్ రంగినేని అభిలాష్ బి ఆర్ ఎస్ నాయకులు కురువ పల్లయ్య కార్తీక్ వేణు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 06.జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని మందమర్రి పట్టణ బిజెపి అధ్యక్షులు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సప్పిడి నరేష్ మాట్లాడుతూ... భారతదేశం కి స్వాతంత్రం వచ్చిన తరువాత అప్పటి దేశ ప్రధాని నెహ్రూ దురాలోచన కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి హోదా ఇవ్వడాని నిరసిస్తూ పాదయాత్ర చేస్తున్న తరుణంలో అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం జైల్లో బంధించి కాంగ్రెస్ ప్రభుత్వమే హత్య చేయించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దీక్షితులు, రోడ్డ మోహన్. పట్టణ ప్రధాన కార్యదర్శులు రంగు శ్రీనివాస్, కర్రావుల వినయ్, పట్టణ ఉపాధ్యక్షుడు పోతునూరి రాజేందర్, నాయకులు ఎర్రోజుల శ్రీనివాస్, ఓం ప్రకాష్, గాదె రాములు తదితరులు పాల్గొన్నారు.



## పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న...

### తెలంగాణ ఉద్యమకారుడు వీరమల్ల ప్రకాష్

ఖిల్లా ఘన్పూర్ మండల్ జూలై 6 (మన సాక్షి గొంతుక ): వనపర్తి జిల్లా కిల్లా ఘనాపురం మండలంలోని బాదం సరోజినీ దేవి ఫంక్షన్ హాల్ లో దేవరకొండ విజయ్ అనిత గార్ల కూతురు చీర వేడుక కార్యక్రమంలో ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు విరమల్లు ప్రకాష్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రకాష్ వెంట టిఆర్ఎస్ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య వనపర్తి టిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎం సునీల్ వాల్మీకి బి ఆర్ఎస్ నాయకులు కార్తీక్ ప్రతాప్ విజయ్ దేవరకొండ అశోక్ గౌడ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 07 జూలై 2025

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

# సమ్మె నోటీసు





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఈనెల 9వ తారీకు వివిధ ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆరోజు వ్యాపార సంస్థలు బందు చేసి వ్యాపార సంస్థల్లో పనిచేసే కార్మికులందరూ ఈసమ్మెలో పాల్గొనాలని బోనకల్ మండల వివిధ వ్యాపార షాపులకు బోనకల్ మండల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కిలారు సురేష్,బంధం శ్రీనివాసరావు బోయినపల్లి వీరబాబు తెల్లాకుల శ్రీనివాసరావు,జొన్నలగడ్డ సునీత, గుగులోతు నరేష్,ఉప్పర శ్రీను,బూర్గుల అప్పచారి,గద్దె రామారావు,ఎస్.కె షీలార్,ఎస్.కె బుజ్జి మేస్త్రి,కొమ్మినేని సీతారాములు,బత్తినేని రాంబాబు తదితరులు సమ్మె నోటీసు అందజేసిన వారిలో ఉన్నారు.



## శంకర్‌పల్లి విఠలేశ్వరాలయంలో
## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపాన గల విఠలేశ్వర ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్వర్ జోషి ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారస్తుడు అనిశెట్టి సురేష్ స్వప్న దంపతులు స్వామికి, అమ్మవార్లకు క్షీరాభిషేకం చేశారు. ఉదయం స్వస్తివాచనం, అఖండ దీపస్థాపన, గణపతిపూజ జరిగాయి. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి నిజరూప దర్శనాన్ని కల్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం స్వామివారని పూజారి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి సత్యనారాయణ, టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పార్సి బాలకృష్ణ, జూలకంటి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# వైకుంఠపురం అభివృద్ధికి వేదిక

## స్వచ్ఛంద నిధులతో కమిటీ హాల్ నిర్మాణం

కాలనీవాసుల ఐక్యతకు ప్రతిరూపంగా నిలుస్తోంది: అధ్యక్షుడు ఎ.కృష్ణ గౌడ్

బడంగ్‌పేట, జూలై 6 (మన సాక్షి గొంతుక):రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట మునిసిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో గల శ్రీ వైకుంఠపురం కాలనీ అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది. ప్రభుత్వం సహకారం లేకుండానే కాలనీవాసులు స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈ క్రమంలో కాలనీలో అత్యవసరంగా అవసరమైన కమిటీ హాల్‌ను నిర్మించి ఆదివారం ప్రారంభించారు.ఈ హాల్ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం అందించిన మర్రి జగన్ మోహన్ రెడ్డితోపాటు ఇతర విరాళదాతలకు ప్రత్యేకంగా జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఎ.కృష్ణ, ఉపాధ్యక్షుడు కోటగిరి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి జి.సురేందర్ కుమార్, కోశాధికారి జె.ఆంజినేయులు, సభ్యుడు కొట్టం రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు ఎ.కృష్ణగౌడ్ మాట్లాడుతూసామూహికంగా ఏ పని చేపడితే అది తప్పకుండా ఫలిస్తుందన్న నమ్మకంతో ఈ కమిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టాం. కాలనీవాసులందరి సహకారంతోనే ఈ నిర్మాణం పూర్తయ్యింది. ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం సమృద్ధికి ఇది మోడల్ కాలనీగా మారుతోంది. ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి సహకరించడం అభినందనీయం. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వై.సుదర్శన్ రెడ్డి, చెర్కుపల్లి వెంకట్ రెడ్డి, ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ సభ్యులు, మహిళా సంఘాలు, పెద్దలు, యువత స్వచ్ఛందంగా పాల్గొనడంతో కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగింది.



## చౌదర్ పల్లి గ్రామంలో వైభవంగా

# మొహరం పండుగ

### బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి షమీం



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో పీర్ల పండుగ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి షమీం ఆధ్వర్యంలోవైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీర్లను ప్రతిష్టించిన రోజు నుండి పది దినములు, పిర్లను సవారుఎత్తి ఊరేగింపు చేసే రోజు వరకు గ్రామంలో హిందూ ముస్లిం భాయి అంటూ సోదర భావంతో పీర్ల ముందు మంటలు వేసి హసై దూల హారతి కాల గజల గమ్మతి, దటీలు కావాలా స్వామికి అంటూ హిందూ ముస్లిం సోదరులు ఒకరినొకరు చేతులు పట్టుకొని, ఆటలు వాడుతూ, చిందులు వేస్తూ, సంతోషకరమని ఆయన అన్నారు. అల్లా ఆశీర్వాదాలతో గ్రామంలో మంచి పంటలు పండి గ్రామస్తులు,రైతులు, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో సల్లంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీర్ల మందిరం కమిటీ మెంబర్స్ మోసిన్, యాసిన్, రైస్, షబ్బీర్, పర్వేజ్, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తిరుమల
# గంగాధర్ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతి నిధి కోరుట్ల (జవ్వాజి గంగాధర్): కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మును ముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడేపు మధు ఎంబేరి సత్యనారాయణ చిట్యాల లక్ష్మణ్ తేడ్డు విజయ్,పేట భాస్కర్ , కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పీర్లను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండలం పరిధిలోని ఆరుట్ల గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా శనివారం రాత్రి ముస్లింసోదరులు ప్రతిష్టించిన పీర్లను దర్శించుకొని పీర్లపై దాట్టి సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేసినకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్యగౌడ్.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాదిగ జెఏసి ఛైర్మెన్ కంబాల పల్లి భాస్కర్ గ్రామ పెద్దలు మాడుగుల కృష్ణ గౌడ్ ముస్లింసోదరులు పెద్దలను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ముస్లింసోదరులతో కలిసి పిర్ల ముందు మంట చుట్టు తిరుగుతూ



దుల ఆటలో చిందులు వేసిన పెద్దలు.ఈసందర్భగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాధగో ని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు పీర్లను ప్రతిష్టించిన రోజు నుండి పదిరోజులు పీర్లనుఎత్తి ఊరేగింపు చేసే రోజు వరకు ఆనాటి నుండి నేటి వరకు గ్రామాల్లో హిందూ ముస్లిం బాయి బాయి అంటూ సోదర భావంతో పీర్ల ముందు మంట వేసి హస్సేదుల అంటూ హిందూ ముస్లిం సోదరులు కలిసి ఒకరినొకరు చేతులుపట్టు కొని ఆటలు ఆడుతూ చిందులు వేయటం చాలా సంతోషకరం అన్నారు.ఎప్పట్టికి హిందూ ముస్లిం బాయి బాయి అంటూ కలిసి మెలిసి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో,జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింసోదరులు. యండి జిలని, యండి గాలబ్,యండి సలాం,యండి రపిక్, యండి సద్దాం,యండి సజీన్, యండి హాజిమ్, యండి గాపర్,అశ్రాఫ్, యండి షకేర్ తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం కృషితో ఎదగాలి

### ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బూర శివ గౌడ్ ఏర్పాటుచేసిన మన ఫాస్ట్ ఫుడ్, బిర్యాని సెంటర్ ను ఏర్పాటు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన టిపిసిసి సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి.బూర శివ గౌడ్ కుటుంబ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డిని ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఎదగాలని సూచించారు. పరిశుభ్రత పాటించి నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు కస్టమర్లకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి,సదానందం, ప్రదీప్ రెడ్డి, మూర్తి, ఐలేష్ యాదవ్, మహేష్ గౌడ్, శ్రీనివాస్, బాలరాజ్, ధనరాజ్, చరణ్, భరత్, మధు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## మా సంక్షేమ పథకాలతో పుట్టగతులు ఉండవని ప్రతిపక్షాల ఆందోళన







మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర నియోజకవర్గ కేంద్రంలో స్థానిక పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల మంజూరు కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొని అర్హులైన వారికి ఇండ్ల మంజూరు పత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ మా సంక్షేమ పథకాలతో పుట్టగతులు ఉండవని ప్రతిపక్షాల ఆందోళన రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ఇల్లు ఆత్మగౌరవమే లక్ష్యం ఇందిరమ్మ ఇళ్ల కోసం ఒక్క ఏడాదిలో 22 వేల కోట్లు ఖర్చు చేయడం దేశంలోనే ఓ రికార్డుపుట్టిన బిడ్డ నుంచి వృద్ధిడి వరకు సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో పుట్టగతులు ఉండవని ప్రతిపక్షాలు ఆందోళన చెందుతున్నాయి కుట్రలు పన్నుతున్నాయి ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం నిటారుగా నిలబడి పని చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మధిరలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కోటి పది లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధిడి వరకూ ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం కేవలం ఏడాదిన్నర కాలంలోనే అందించాం అన్నారు.



# ఎన్సీపీ మండల అధ్యక్షుల నియామకం

### కల్లూరు, తల్లాడ మండలాలకు నూతన నాయకుల నియమకంపై మద్దిశెట్టి సమీరు ప్రకటన

ఖమ్మం, జూలై 6 (మన సాక్షి గొంతుక:తెలంగాణ రాష్ట్రంలో ఎన్సీపీ పార్టీ ప్రాధాన్యతను పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని రాష్ట్ర అధ్యక్షుడు మద్దిశెట్టి సమీరు తెలిపారు. ఈ మేరకు ఖమ్మం జిల్లాలోని కల్లూరు మండల అధ్యక్షునిగా చెవుల నవీన్‌ను, తల్లాడ మండల అధ్యక్షునిగా బత్తుల బాలకృష్ణను నియమించినట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ శక్తిని గ్రామ స్థాయికి తీసుకెళ్లి, జనానికి మేలు చేసే విధంగా కొత్తగా నియమితులైన అధ్యక్షులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.“మహిళలు, యువత, కార్మికులు, రైతులు మరియు అన్ని వర్గాల ప్రజలకు మన పార్టీ విధానాలు చేరేలా కార్యాచరణ కొనసాగుతుంది. నాయకులంతా బాధ్యతగా వ్యవహరించాలి,” అని మద్దిశెట్టి స్పష్టం చేశారు.ఈ నియామక వివరాలు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పార్టీ జాతీయ అధ్యక్షుడు అజిత్ పవార్, యువజన విభాగ అధ్యక్షుడు ధీరజ్ శర్మ, జాతీయ ప్రధాన కార్యదర్శి యాష్ పవార్, రైల్వే మండలి సభ్యులకు తెలియజేయబడినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాస్ గౌడ్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం



మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్మధిర వాస్తవ్యులు అందరికీ సుపరిచితులు.మధిర హెచ్పీ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత శ్రీమతి దోసపాటి కళ్యాణి కుమారుడు దోసపాటి ఉజ్వల్(యూ ఎస్) పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులు మరియు హెచ్.పీ గ్యాస్ సిబ్బంది.. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న దోసపాటి ఉజ్వల్ కి అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన ఆర్కే ఫౌండేషన్ నిత్య అన్నదాత శ్రీమతి కళ్యాణి కి మరియు మధిర హెచ్పీ గ్యాస్ సిబ్బందికీ ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు..ఆర్ కె ఫౌండేషన్.7702649709.



## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

### -జయంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు

### బిజెపి మండల అధ్యక్షులు జర్పుల విజయ్ నాయక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ని పురస్కరించుకొని యాచారం మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి మెక్కలు నాటారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా వచ్చిన రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. శ్యాం ప్రసాద్ ఆలోచనలు నేడు మన ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్నారని, భారత దేశం లో ఒకే విధానం, ఒకే చట్టం ఒకే ప్రధాని ఉండాలని అనే ఆలోచన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జిది అని అయన వేసిన సిద్ధాంతం వల్ల నేడు భారత దేశం నరేంద్ర మోడీ నాయకత్వం లో అన్ని రాష్ట్రాలలో బలంగా ఉందని అన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగికర్ రమేష్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్,మండల ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ,ఉపాధ్యక్షులు నారిమల్ల రమేష్ ,బీజేవైఎం మండల అధ్యక్షులు బూత రాజు నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు వల్లముల బాల్ రెడ్డి, నాయిని పాండు రెడ్డి, ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, కుంచారం సందీప్ రెడ్డి,రమేష్ ముదిరాజ్, గుడాల వెంకటేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## పేదల కంట్లో వెలుగు నింపిన ఉచిత కంటి వైద్య శిబిరం



కల్వకుర్తి, జూలై 6 (మన సాక్షి గొంతుక):కల్వకుర్తిలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి రెండో రోజు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించిన ఈ శిబిరానికి వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. కంటి పరీక్షలతో పాటు ఉచిత శస్త్రచికిత్సలు, కంటి అద్దాల పంపిణీ వంటి సేవలందుతోందన్న విశ్వాసంతో ప్రజలు ఆసక్తిగా పాల్గొన్నారు.ఈ శిబిరాన్ని సందర్శించిన మానవతా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్య మాట్లాడుతూ "పేదల కంటి సమస్యలపై శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ, వారికి వెలుగు నింపే గొప్ప సేవా కార్యక్రమాన్ని సుంకిరెడ్డి చేస్తున్నారు. కంటి చికిత్సలతో పాటు



అద్దాల పంపిణీ చేయడం అనేది సామాజిక నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం. ఈ సేవలు మరింత విస్తరించాలని ఆశిస్తున్నా" అని పేర్కొన్నారు.శిబిరంలో జరిగిన వైద్య సేవల వివరాలు: మొత్తం హాజరైన వారు %-% 600 మంది కంటి పరీక్షలు నిర్వహించిన వారు %-% 440 మంది శుక్లాల శస్త్రచికిత్సకు ఎంపికైన వారు %-% 28 మంది ఉచితంగా కంటి అద్దాలు పొందిన వారు %-% 263 మందిఈ కార్యక్రమంలో మానవతా ఫౌండేషన్ సభ్యులు సందీప్, ప్రవీణ్, అలాగే ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, జైపాల్ రెడ్డి, యూసఫ్, రఘు, గణేష్, రమేష్ నాయక్, శ్రీపతి, శేఖర్, రాఘవేందర్, శ్రీను, నాగిళ్ల శివ, మహేష్, భాస్కర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆధైర్య పడొద్దు అండగా ఉంటాం

### 1998-99 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు

### -1 లక్ష రూ. 50 కిలోల బియ్యం అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల 1998-99 పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు దొడ్డి అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం తన స్నేహితుడు అశోక్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి 1 లక్ష రూపాయలు, 50 కిలోల బియ్యం , ఆర్థిక సాయం అందించారు. వారి పిల్లలు చదువుకోవడం కోసం భవిష్యత్తులో ఆదుకుంటామని, భరోసా ఇచ్చారు. బాధపడొద్దు, ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ సరిత రంగారెడ్డి, లిక్కి నర్సింహారెడ్డి, సింగారం వెంకటయ్య, ఇబ్రహీం, స్నేహితులు శ్రీనివాస్ చారి, కొండ్రు శివ, ఎన్ నరేష్, పి శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, యాదగిరి, పి రమేష్, సుధాకర్, అలివేలు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్ష



ముచ్చంతల్, జూలై 6(మన సాక్షి గొంతుక:తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శంషాబాద్ మండలం ముచ్చంతల్ గ్రామంలో ఉన్న శ్రీ చిన్న జీయర్ స్వామి దేవాలయాన్ని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా అనేగౌని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ"ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి. మంచి వర్షాలు కురిసి రైతుల పంటలు అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించాం. తొలి ఏకాదశి పర్వదినం ప్రతి ఒక్కరికీ శుభం తీసుకురావాలి" అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెద్దగోల్కొండ మాజీ సర్పంచ్ దంపతులు ఆనేగౌని స్వరూప నరసింహ గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దంపతులు ఆనేగౌని శ్రీవాణి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆరు గ్యారంటీలు ఆమలు అయ్యే వరకు వదిలిపెట్టం

### మాజీ ఎంపిపి కృపేష్ బిఆర్ఏస్ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:బిఆర్ఏస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పై కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించిన బిఏస్ఆర్ శ్రేణులు ఆదివారంఇబ్రాహీంపట్నం బిఆర్ఏస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎంపిపి కృష్ మాట్లాడుతూ...

లింగంపల్లి డబుల్ బెడ్ రూమ్ లో అప్పటి బిఆర్ఏస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామ సభల ద్వారా లబ్ది దారులకు ఎంపీక చేయటం జరిగిందని,

శనివారం లింగంపల్లిలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి డబుల్ బెడ్ రూం ఇళ్లు సందర్శించి సౌకర్యాలు కల్పించాలని కోరారని తప్ప ఎలాంటి తప్పుడు మాటలు అనలేదు. కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడిన మాటలు ఖండించిన బిఆర్ స్ నేతలు.తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచిరెడ్డీ కిషన్ రెడ్డి నాయకత్వాన ఇబ్రహీం పట్నం నియోజక వర్గం వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందిందని అన్నారు.ఇబ్రహీంపట్నం కట్ట వెడల్పు చేసి యాక్సిడెంట్లు జరగకుండా చేశారని గుర్తు చేశారు. గతంలో శంకుస్థాపన చేసి అభివృద్ధి చేస్తే ఇప్పుడు మీరు ప్రారంభోత్సవం చేస్తున్నారు. తప్ప కొత్త గా నిధులు వచ్చింది తెచ్చింది ఏమి లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం 8నెలల హయంలో ఎక్కడ ప్రజలకు న్యాయం జరగలేదు.అభివృద్ధిలో ప్రభుత్వం పెయిల్ అయిందని తెలిపారు. రైతు భరోసా, రైతు బంధు రావడం లేదు.రుణ మాఫీ ఎక్కడ జరగలేదు..మహిళలకు 2500, ఉచిత స్కూటీ ఇస్తానని ఇవ్వలేదు..పెళ్లి చేసుకున్న నిరుపేదలకు తులం బంగారం లేదు.నిరుద్యోగులకు భృతి ఇస్తానని ఇవ్వలేదు.మల్ రెడ్డి కి ,మంచి రెడ్డీ కి ఎంత పేరు ఉందో నియోజక వర్గ ప్రజలకు తెలుసా అన్నారు.ఇబ్రహీం పట్నం క్యాంపు కార్యాలయంలో ఎవరు అందుబాటు లో ఉన్నారో ప్రజలు కు తెలుసన్నారుఎం కె ఆర్ ఫౌండేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి1400 మందికి ఉద్యోగాలు వచ్చాయి.ప్రభుత్వం బాగోతం 18 నెలలలో మొత్తం ప్రజలకు అర్థం అయింది. మంచి రెడ్డీ కిషన్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదు..కబర్దార్ కాంగ్రెస్ నాయకులకు హెచ్చరించారు. నియోజకవర్గం ప్రజలకు ఆరు గ్యారటీలు అమలు అయ్యే వరకు ప్రభుత్వాన్ని వదిలేది లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో గ్రామాలకు వెళితే ప్రజలు మీకు బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఏస్ మండల అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, మంగల్ పల్లి సొసైటి చైర్మన్ మహేందర్ రెడ్డి, దాడుమైలారం సొసైటి చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి,దేరంగుల నరసింహ, నంది కొండ భాస్కర్ రెడ్డి, బూడిద నర్సింహా రెడ్డి,గోపాల్,సామాల శ్రీనివాస్ రెడ్డి,ప్రేమ్ కుమార్,యువ నాయకులు నిట్టు జగదీష్,శ్రీనివాస్ రెడ్డి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తాళ్లపల్లి గూడాలో తొలి ఏకాదశి సామూహిక వ్రతాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల పరిధిలోని తాళ్లపల్లిగూడ శ్రీ భవానీ రామ లింగేశ్వర స్వామి దేవాలయం లో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా మహా రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ డా, బిక్షపతి మాట్లాడుతూ ..ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానసిక ప్రశాంతత నిస్తాయని, అందరు ఆధ్యాత్మిక చింతన అలవరచు కోవాలని అన్నారు. కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సబ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, గ్రామస్థులు వెంకటేశ్వర రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు అయిలయ్య, అనిత గ్రామస్థులు మహిళలు పాల్గొన్నారు.

## యాచారం మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల నూతన కార్యవర్గం ఎన్నిక



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షునిగా నడ్డి నరేందర్, ఉపాధ్యక్షుడిగా ఆలంపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల శేఖర్ యాదవ్, కార్యదర్శుడిగా కట్టెల మధు, కోశాధికారిగా కర్రె జంగయ్య, సలహాదారులుగా సంగెం ప్రభాకర్ ఆనంద్, విజయ్, వెంకటేష్ యాదవ్, నరసింహ, నడ్డి విజయ్, లింగం యాదవ్, మల్లేష్, శివలు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..ఫోటోగ్రాఫర్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ప్రతి ఒక్కరు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య వస్తే అందరూ స్పందించి ముందుకు నడవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి త్యాగానికి ప్రతీక మొహర్రం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మత సామరస్యానికి త్యాగాలకు ప్రతీక మొహర్రం పండుగ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం రోజున ఆరుట్ల గ్రామంలో జరిగిన మొహర్రం వేడుకల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య ,మార సురేష్ ,ఎన్నిదుల సురేష్ ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, పాండాల శ్రీనివాస్, ఎండి గాలేబ్, రావుల నాగరాజు, ఎండి అజీమ్ ,ఎండి జిలానీ, ఎండి ఇమ్రాన్ ,ఎండి గఫార్ ,ఎండి జాఫర్, ఎండి అర్షద్, కుకుడాల నరేందర్ రెడ్డి ,పాండాల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కామన్ స్వాగత తోరణం ఏర్పాటుకు భూమి పూజ



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం నుండి సిద్దిపేట రోడ్డుకు కొడవటూర్ సిద్దులగుట్ట దేవస్థానానికి వెళ్లే మార్గంలో పాత కమాన్ తొలగించి, నూతన కమాన్ స్వాగత తోరణం ఏర్పాటు చేయుటకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొబ్బరికాయలు, కొట్టి పూజలు చేశారు.దాత వల్లాద్రి చందన రమణారెడ్డి అజిత్ రెడ్డి అనురాగ్ రెడ్డి 10,50,000 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు దేవస్థాన అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. త్వరణం ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో సిహెచ్ వంశీ , చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ధర్మకర్తలు నిమ్మ కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,రామకృష్ణ ,భాస్కర్, రాములు, రాజయ్య, కొడవటూరు మాజీ సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అల్వాల ఎల్లయ్య, జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, కూచన సుప్రీమ్ ,గంగరబోయిన మహేందర్, మిలాపురం కనకయ్య ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ మరియు సిబ్బంది పాల్గొన్నారు.